శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరుకు నంది అవార్డు ప్రదానం



**కావలి, జులై 31 ప్రభాతవార్త :** కావలి మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ పారిశ్రామికవేత్త వంటేరు వేణుగోపాలరెడ్డికి నంది అవార్డు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా హైదరాబాద్ రవీంద్రభారతిలో బుధవారం వంటేరును సత్కరించి నంది అవార్డు అందజేశారు. ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్, క్రీస్తులో సంపూర్ణత ఇవాంజికల్ మిషన్ బైబిల్ కాలేజ్, విజయ్ హెల్పింగ్ హ్యాండ్ అండ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన నంది అవార్డు ప్రధానోత్సవంలో కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరును ఘనంగా సత్కరించి నంది అవార్డును అందజేశారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజికవేత్త, సొంత నిధులతో కావలి నియోజకవర్గ అభివృద్ధికి డాక్టర్ వంటేరు వేణుగోపాలరెడ్డి ఎంతగానో కృషి చేశారని, ఆ సేవలకు గుర్తుగా నంది అవార్డును అందజేసి సత్కరించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రతి ఒక్కరు జాతీయ భావం పెంపొందించుకోవాలి



**కావలి, జులై 31 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కావలి పట్టణ ఎయం బేకరి సెంటర్ అన్న క్యాంటిన్ ఎదురుగా నిర్మాణం చేపడుతున్న వంద అడుగుల జాతీయ పతాకంకు సంబంధించిన పనులను బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి టిడిపి నేతలతో పరిశీలించారు. కావలి పట్టణానికి ఒక ఐకానిక్ వుండేలా ఎమ్మెల్యే కావ్య సొంత నిధులతో స్వీయ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు. పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌కు తగు సూచనలు అందజేశారు. డిజైన్ ప్రకారం త్వరితగతిన పనులు చేపట్టి ఆగష్టు 15న ప్రారంభమయ్యేలా చూడాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే కావ్య వెంట కావలి టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## కామాక్షితాయి సన్నిధిలో సారె సమర్పణ



**బుచ్చి జులై 31 ప్రభాతవార్త :** ద్వాదశ మాసంలో కెల్లా దక్షణాయన పుణ్యకాలంలో వచ్చే ఆషాడమాసం ఎంతో విశిష్టమైనది. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు భక్తుల ఇలవేల్పు అయిన జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారి కామాక్షితాయికి 100 మంది ముత్తయిదువులుచే సారి సమర్ణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. సారె సమర్పించిన ముత్తైదువులకు ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి స్వామి అమ్మవార్ల దర్శన కల్పించారు. ఉచిత ప్రసాద వితరణ చేశారు. అనుమాలశెట్టి కామాక్షి ఆద్వర్యంలో శ్రీ భ్రమరాంబికా సేవా సమితి నెల్లూరు, కావలి వారు విశేషంగా వివిధ పుష్పలతో 9 పూలమాలలు, గోమేదికంమాల, తామర గింజలుమాల, యాలకల మాల, నవధాన్యాములు మాల, విభూది ఉండల మాల, యాలుకల మాల, వట్టివేరు మాల, చెర్రీస్ మాలలు, పసుపు కొమ్ముల మాలలు గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారికి వివిధ రకాల నివేదనలు సమర్పించారు. ఈకార్యక్రమంలో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయ నూతనకమిటీ ప్రమాణ స్వీకారం



**నెల్లూరు, జులై31 ప్రభాతవార్త-విద్య :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం పాలక మండలి నూతన కమిటీ సభ్యుల ఎంపిక, ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని బుధవారం నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేటలోని అమ్మవారి ఆలయంలో నిర్వహించారు. ఈ ఎంపికల్లో కమిటీ అధ్యక్షులుగా కోట గురుబ్రహ్మం, ఉపాధ్యక్షులుగా వేమూరు వెంకట ప్రసాద్‌లు ఎంపికైయ్యారు. అలాగే కార్యదరి ్శగా నిచ్చెనమెట్ల చిరంజీవి, సహాయ కార్యదరి ్శగా మునగా వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మమెమ్మ జనార్ ్ధనరావులు ఎంపికైయ్యారు. కమిటీ సభ్యులుగా ఎంపి ఆంజనేయులు, రాజా హజరత్‌బాబు, కోలిపాకుల సురేష్‌బాబు, పాడమాల రమేష్, తన్నీరు కిషోర్ కుమార్, వాయుగుండ్ల బ్రహ్మయ్య, చాటకోండ వెంకటేశ్వర్లు, కారంశెట్టి ప్రవీణ్‌కుమార్, పైడా క్రిష్ట ప్రియలు ఎంపికైయ్యారు. వీరు ఆలయంలో అమ్మవారి సాక్షిగా ప్రమాణస్వీకారం గావించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు కోట గురు బ్రహ ్మం మాట్లాడుతు తమ నూతన కమిటీ ఆద్వర్యంలో ఆలయ బాగోగులు, అమ్మవారి దూపధీప నైవేద్యాలు, నిత్య కైంకర్యాలు గతం కంటే ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. నిత్య అన్నదాన కార్యక్రమం, పూజలు, ఎధావిదిగా జరుగుతాయని స్పష్టంచేశారు. సుమారు 7 సంవత్సరాలుగా పాత కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణానికి అయిన ఖర్చులు, తదితర వాటిని ఇతర సభ్యులకు తెలుపకుండా ఉండటం పలు అనుమానాలకు తావు ఇస్తుందని, గత వంత్సరం ఏమాత్రం నిభందలను పాటించకుండా రాత్రికి రాత్రే పాట కమిటీని తీసివేసి దాని స్ ్థనంలో అప్పటి నూతన కమిటీని ఏర్పాటుచేసే హక్కు వారికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. అమ్మవారి ఆలయ నిర్మాణం , అభివృద్ధి పేరుమీద వసూల్లు చేసిన ప్రతి రూపాయికి లెక ్క చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో అన్నీ నిబందలను తుంగలో తోక్కి ఆలయం అంటే కేవలం పాత కమిటీ సబ్యులే అన్న చందంగా ప్రవరి ్తంచారని, దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఇప్పుడు తాము నూతన కమిటీగా ఏర్పడి ప్రమాణస్వీకరాం చేస్తుంటే అన్యాయం జరిగినట్లు మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. గతంలో కంటె ఉత్తమంగా అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని, భక్తులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ప్రశాంతంగా అమ్మవారి దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. తమకు సహరించిన అందరికి ఆయన ధన్య వాదాలు తెలిపారు. ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌ను సత్కరించిన కావలి ఎమ్మెల్యే



**కావలి, జులై 31 ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌ను బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయునను దుశ్శాలువతో సత్కరించి పూలబొకెను ఎమ్మెల్యే అందజేసి అభినందించారు. అనంతరం కావలి నియోజకవర్గంలోని పరిస్థితుల్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు.

## జిల్లాల పలువురు డిఎస్పిల బదిలీ

**నెల్లూరు క్రైం, జులై 31, ప్రభాతవార్త :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పలువురు డిఎస్పిలను బదిలీ చేస్తూ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, నాయుడుపేట డిఎస్పి శ్రీనివాసరెడ్డి, నెల్లూరు రైల్వే డిఎస్పి విజయభాస్కర్‌లను బదిలీ చేస్తూ బిజేపి కార్యాలయంలో రిపోర్టు చేసుకోవాల్సిందిగా ఉత్తర్వులు పేర్కొన్నారు. అలాగే నెల్లూరు సిసిఎస్ డిఎస్పి రామకృష్ణ చారిని తిరుపతి ట్రాఫిక్ డిఎస్పిగా, నెల్లూరు ట్రాఫిక్ డిఎస్పి శ్రీనివాసులు, వినుకొండ డిఎస్పిగా బదిలీ చేశారు. అలాగే ఇప్పటికే ఖాళీగా ఉన్న నెల్లూరు రూరల్ డిఎస్పిగా ఘట్టమనేని శ్రీనివాస్‌ను నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## భవన నిర్మాణాలు ప్రణాళికాబద్దంగా ఉండేలా పర్యవేక్షించండి : కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు కార్పొరేషన్, జులై 31, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలర సంస్థ పరిధిలోని నూతన భవన నిర్మాణాలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా సచివాలయ వార్డు ప్లానింగ్ కార్యదర్శులు పర్యవేక్షించాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు, సచివాలయ వార్డు ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ నూతన భవన నిర్మాణ అనుమతుల కోసం యజమానులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అనంతరం సచివాలయ పరిధిలోని కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో స్థలాన్ని పరిశీలించి వివరాలను నమోదు చేయాలని సూచించారు. నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ కార్పొరేషన్ నిబంధనల మేరకు నిర్మాణం జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. ప్లాన్ మంజూరుకు అవసరమైన మేరకు ధ్రువీకరణ పత్రాలు సమర్పించకపోయినా, ఇతర ప్రమాణాలను భవన యజమానికి వివరణ అందించి పూర్తి వివరాలతో తిరిగి దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రణాళికాబద్ధమైనా నగర నిర్మాణానికి కార్యదర్శులు అంతా కృషి చేయాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ దేవి కుమారి టౌన్ ప్లానింగ్ విభాగం గుమస్తాలు, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఆత్మార్పణకైనా సిద్ధం...ఆలయాన్ని అప్పగించేది లేదు

### 18న ఆలయ కమిటి జనరల్‌బాడీ సమావేశం

### ఆలయ నిర్మాణ నిధుల్లో ప్రతిరూపాయికి నాదే బాధ్యత

### దేవస్థానం గౌరవాధ్యక్షులు ముక్కాల ద్వారకాధ్



**నెల్లూరు, జులై31 ప్రభాతవార్త-విద్య :** అధికార బలం, పోలీసుల జులుంతో ప్రమాణస్వీకారం గావించినంత మాత్రాన ఆలయాన్ని నూతన కమిటీకి అప్పగించేంది లేదని... దీనిపై తాను ఆతా ్మర ్పణకైనా సిద్ధంగా ఉన్నానని కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ గౌరవాధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ పేర్కొన్నారు. బుధవారం నవాబుపేటలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కాల మాట్లాడుతు ఆగస్టు 20వ తేదీ వరకు తమకు ఆలయ కమిటీగా సమయం ఉందన్నారు. ఆలయానికి సబంధించిన 3890మంది సభ్యుల సమక్షంలో ఈనెల 18న జనరల్ బాడీ సమావేశం నిర్వహించి బైలా ప్రకారం ఎన్నికలకు వేల్లేందుకు తాము ప్రళాళికలు సిద్దం చేసుకుంటున్నామన్నారు. ఆలయ నిరా ్మణ సమయంలో సేకరించిన నిదులు, దానాలకు సబందించి ప్రతి రూపాయికి తానే బాద్యత వహిస్తామని, జనరల్‌బాడీ సమావేశంలో సభ్యులు వారి వారి అనుమానాలను నివృతి చేసుకోవచ్చున్నారు. ఆలయ నిర్మాణంలో సుమారు 4000వేల మంది సభ్యులు, 500మందికి పైగా దాతలు విరాలాలు ఇచ్చారన్నారు. ఈ నిదులు దుర్వినియోగం జరిగినట్లు నిరూపిస్తే ఆత్మార్పణ చేసుకుంటామని పేర్కొన్నారు. 18న జరిగే జనరల్ బాడీకి అనుమానం ఉండే వారు వారి వారి ఆడిటర్లనను కూడా తీసుకురావచ్చున్నారు. అంగబలం, రాజకీయ బలం, పోలీసులు బలం ఉన్నాయని తమ కమిటీ సభ్యులను గృహనిర ్బందం చేసి , పోలీసుల కనుసన్నల్లో ఆలయంలో నూతన కమిటీ అంటూ ప్రమాణ స్వీకారం గావించటం సరైన పద్ధతి కాదన్నారు. కేవలం పది మంది సభ్యులు కలిసి కమిటీగా ఏర్పడిన వారికి అస్సలు విలువ లేదని, వారికి ఆలయాన్ని, నిదులను అప్పగించే ప్రశక్తే లేదన్నారు. అమ్మవారు తమకు గత కొద్ది సంవత్సరాలుగా కల్పించిన అవకాశాన్ని నీతి నిజాయితీగా నిర్వహించామని, జనరల్ బాడీలో సభ్యులు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టంచేశారు. ఏదైనా నిబందనల ప్రకారం జరగాలని, ఇలా జులం చూపించి స్వాదీన పరుచుకోవటం తెలుగుదేశం , జనసేన అధినేలను కూడా సహించరన్నారు. ఇప్పటికైనా పోలీసులు బైలాకు ప్రాముఖ్యత ఇవా ్వలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యుల హౌస్ అరెస్టు



**నెల్లూరు, జులై31 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్ ్ధనిక నవాబుపేటలో వెలసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆయన పాలక కమిటీ సభ్యులను పోలీసులు ముందు జాగ్రత్తల్లో భాగంగా హౌస్ అరెస్టు చేశారు. ఇందులో భాగంగా ఆలయ గౌరవాధ్యక్షులు, ఆర్యవైశ్యమహా సభ రాష్ట్రనేత ముక్కాల ద్వారకాద్, ఆలయ చైర్మన్ శ్రీరాంల సురేష్, లతో పాటూ కమిటీ సభ్యుల ఇళ్లకు బుధవారం చేరుకున్న పోలీసులు వారికి నోటీసులు జారీ చేసి వారికి సహకరించాలని కోరారు. నూతన కమిటీ నేడు ఆలయంలో ప్రమాణ స్వీకారం చేసు ్తన్న నేపద్యంలో ఎటువంటి అవాంచనీయ సంఘటలను జరుగకుండా అందరిని ముందస్తు హౌస్‌అరెస్టులు చేయటం జరిగిందని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. కాగా తమ కమిటీకి ఆగస్టు 20 వతేదీ వరకు సమయం ఉందని, సుమారు 3890మంది సభ్యులు తమ ఆలయంలో భాగస్వాములుగా ఉన్నారని , బైలాను పాటించకుండా ఇలా దొంగదారిలో ఆలయాన్ని స్వాదీనం చేసుకోవాల్సి న అవసరం లేదని ముక్కాల పేర్కొన్నారు. నూతన కమిటీ ఆలయాని స్వాదీన పరుచుకోవటంలో తమకు ఎటువంటి అభ్యంతరం లేదని ఎదానా నియమాలకు లోబడి జరగాలన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మచ్చలా ఉండిపోతుందని దుయ్యబట్టారు. కాగా నూతన కమిటీ ప్రమాణస్వీకారం జరుగుతున్న సందర్భంగా ఆలయంలో ఎటువంటి ఆవాంచనీయ సంఘటలను జరుగకుండా ఆయల పరిసర ప్రాం తాల్లో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జులై 31, ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్, చింతారెడ్డిపాలెంలో సుమారు 50 లక్షల రూపాయిలు నిధులతో సిసి రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, పనులును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. బుధవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని చింతరెడ్డిపాలెంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పనులు పూర్తి చేయాలంటూ అధికారులకు ఆదేశించారు. 50 లక్షల రూపాయిలు నిధులు చింతారెడ్డిపాలెం గ్రామానికి సరిపోవు. భవిష్యత్తులో మరిన్ని నిధులు ఈ ప్రాంతానికి తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో చింతారెడ్డి పాలెం ప్రజలు నన్ను అక్కున చేర్చుకున్నారు. 3వ సారి ఎమ్మెల్యేగా గెలిచిన సంతోషం కంటే ఈ ఎన్నికల్లో చింతారెడ్డి పాలెం గ్రామంలో నాకు మెజారిటీ ఎన్నటికీ మర్చిపోలేదని అన్నారు. ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్రహం, మలాకి, తనూజ, ఏసయ్య, యోహోషువ, రాజేష్, జశ్వంత్, డ్యానీ, ఆంటోనీ, సుమంత్, నాని, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష



**నెల్లూరు అర్బన్, జులై 31, ప్రభాతవార్త :** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ ఎం. సూర్యతేజ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ఎవరికి కేటాయించిన విధులను ఆయా శాఖల అధికారులు బాధ్యతతో నిర్వహించాలన్నారు. అందరు అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పని చేయాలన్నారు. పోలీస్ పెరేడ్ గ్రేండ్స్‌లో జరిగే వేడుకలతో పాటు జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో పండుగ వాతావరణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగేలా విద్యా శాఖాధికారులు కృషి చేయాలన్నారు. అదే విధంగా నెల్లూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌ను శోభాయమానంగా అలంకరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థినీ విద్యార్థులచే నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతలను ఆకట్టుకునే విధంగా ఉండేట్లుగా సంగీత కళాశాల, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన వినూత్నంగా ఉండేట్లుగాను, ఆయా శకటాలపై చేసే ప్రదర్శనలు లైవ్లీగా, విద్యారినీ, విద్యార్థుల్లో స్ఫూర్తి నింపే విధంగా ఉండేట్లు చూడాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పాడేరులో అతిసార విజృంభణ

### మంత్రి ఆనం చొరవతో గ్రామంలో మెడికల్ క్యాంప్





**చేజర్ల జులై 31 ప్రభాతవార్త :** చేజర్ల మండలం పాడేరు గ్రామంలో అతిసార విజృంభణతో విలవిల లాడు తున్నారు. అతిసారా వ్యాధి గత వారం రోజులుగా ఈగ్రామాన్ని పట్టి పీడిస్తుంది. అతిసార కారణంగా గ్రామానికి చెందిన షేక్. ఖాజంభీ అనే వృద్ధురాలు మృతి చెందింది. మరో 50 మంది వ్యాధి బారిన పడి బాదపడుతున్నారు. వీరంతా ఆత్మకూరు, పొదలకూరు ,నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలు, ప్రవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో అతిసార సోకి గ్రామస్తులు బాధపడుతున్నట్లు బుధవారం రాష్ట్ర దేవాదాయ ధర్మదాయశాక మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళడంతో వెంటనే ఆయన అధికారులతో మాట్లాడుతు గ్రామంలో వైద్యధికారులతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసి బాధితులకు చికిత్స చేస్తున్నారు. అతి సార సోకిన వారికి సెలైన్లు కట్టడంతోపాటు, అవసరమైన మందులు అందజేస్తున్నారు. చిత్తలూరు ప్రాధమిక వైద్యధికారి నవీన్, చేజర్ల వైద్యాధికారణి మొహతాబ్ పర్యవేక్షణలో మెడికల్ సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించారు. అలాగే గ్రామంలో ప్రతి ఇల్లు తిరిగి అతి సారకు సంబందించిన వివరాలు స్వీకరించారు. అతిసార సోకి సీరియస్‌గా ఉన్న వారిని నెల్లూరు జిజిహెచ్ ప్రభుత్వ వైద్యశాలకు పంపిస్తున్నారు.

అలాగే మిగిలిన వారికి మందులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్నవారు కోలుకుంటున్నారని తెలిపారు. ఇది ఇలా ఉండగా గ్రామస్తులు మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము పెద్దవాళ్ళం కాబటి కోలుకుంటున్నామని పిల్లలకు వస్తే ఏలా అని భయాందోళనకు గురౌతున్నారు. తమకు మెరుగైన వైద్యసౌకర్యాలు అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామంలో మరుగుదొడ్లు లేకపోవడం వల్ల గ్రామస్తులు ఆరు బయట మలవిసర్జన చేయడం వల్ల అతిసార విజృంబిస్తుందని వైద్యాధికారులు తెలిపారు. అంతే కాకుండా గ్రామంలో ఒక వ్యక్తి చేపల కూర తినడంతో అతి సార సోకిందని వైద్యాధికారులు తెలిపారు.

## జంపా కృష్ణకిషోర్‌కు ఘన నివాళులు



వరికుంటపాడు, జులై31, ప్రభాతవార్తఃజనవిజ్ఞానవేదిక వ్యవస్థాపకులు జాతీయ ప్రధాన కార్యదర్శి నిరంతరం శాస్త్ర విజ్ఞాన ప్రచారకులు కీర్తిశేషులు జంపా కృష్ణకుషోర్‌కు వరికుంటపాడు జెవివి మండల శాఖ అద్వర్యంలో ఘన నివాళులర్పించారు. జంపా కృష్ణ కిషోర్ సంస్కరణ సభలో ఆయనశాస్త్ర విజ్ఞాన ఎరంగ అందించిన సేవలను వ్యక్తులు కొనియాడా రు .జెవివి మండల ప్రధానకార్యదర్శి బి రమణయ్య ఆద్వర్యంలో కృష్ణకిషోర్ చిత్ర పటానికి పూలమా ల లు వేసి నివాళర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ పిడుగ చెన్నకేశవులు, జిల్లా కోశాదికారి పి మాల్యాచలం, సభ్యులు రసూల్ పఠాన్, రమణయ్య, తదితరలు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనాలి



**కావలి రూరల్, జులై 31 ప్రభాతవార్త** జనవిజ్ఞాన వేదిక కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొని సైన్స్ ఫలాలను సామాన్య ప్రజలకు అందించడంలో ముందుండాలని జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో బుధవారం జెవివి కావలి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు. ఆగస్టు నెలలో రెడ్‌క్రాస్ భవనంలో రక్తహీనత వ్యాధిగ్రస్తుల కొరకు తలసేమియా సెంటర్‌ను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జెవివి మహాసభ నుండి నేటి వరకు జరిగిన కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్ కార్యక్రమాలు గురించి తెలియజేయడం జరిగిందన్నారు. కావలి పట్టణ జనవిజ్ఞాన వేదికలో 200 మంది పైచిలుకు సభ్యులుగా నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఈ నెల 4వ తేది కావలి పట్టణంలో జెవివి ప్లీనరీ నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జెవివి ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరాయశర్మ, జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు జి.కళ్యాణి, జిల్లా కార్యదర్శి వేములపాటి మాధవ, ఉపాధ్యక్షులు కె.హరినారపరెడ్డి, సి.కల్లయ్య, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ విశ్రాంత రీజినల్ మేనేజర్ సి.వి.రమేష్‌బాబు, సంయుక్త కార్యదర్శులు సి.శారద, షేక్ ఖాదర్‌బాషా, గుణకల శివయ్య, గాదిరెడ్డి మురళీకృష్ణ, కె.జాన్, జెవివి సభ్యులు పాల్గొన్నారు.

## మందాడి సుబ్బమ్మ ఉత్తరక్రియల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, జులై 31 ప్రభాతవార్త** కావలి పట్టణ వెంగళరావునగర్‌లో బుధవారం మందాడి సుబ్బమ్మ ఉత్తరక్రియల్లో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని ఆమె చిత్రపటం ముందు పూలు వుంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, టిడిపి నేతలు శానం హరి, గంగినేని వెంకటేశ్వర్లనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 11వ ఆంధ్రరాష్ట్ర బీచ్ కబడ్డీ పోటీలు



**ఇందుకూరుపేట, జులై31, ప్రభాతవార్త** రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీపోటీలు కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో కళ్యాణ్‌రెడ్డి సారధ్యంలో పొముదుల శ్రీనివాసులు మహాలక్ష్మీ స్మారక 11వ ఆంధ్ర రాష్ట్ర బీచ్ కబడ్డీ పోటీలకు ఎంకేఆర్ హైస్కూల్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లు సిద్దం చేశారు. క్రీడాకారులకు బీచ్ కబడ్డీ పోటీలకు సంబంధించి టీ షర్ట్ అందించారు. క్రీడాకారులకు క్రీడా ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ప్రతిష్ఠాత్మకంగా ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర స్థాయి పోటీలు జరిగేందుకు సహకరిస్తున్న శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి నాయకులు కళ్యాణ్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని క్రీడా పోటీల నిర్వహణ అధ్యక్షుడు పుముజుల రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా పోటీల నిర్వహణ కార్యదర్శి అజయ్, మండల టీడీపీ నాయకులు చెంచు కిషోర్‌బాబు, మాదాల రమేష్ నాయుడు, పవన్‌రెడ్డి, కోమరిక సుధాకర్, ముంగారి గోపాల్, చంద్రమోహన్‌రెడ్డి, మధురెడ్డి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన సదస్సు



**సైదాపురం, జులై31, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రాపూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు సీడీపీఐ సునంద ఆధ్వర్యంలో మహిళలు, బాలికా చట్టాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహిం చారు. బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, దత్తత వంటి చట్టాలపై అవగాహన కలిగించారు. ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త చట్టాలపై ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని సీడీపీఓ సునంద తెలిపారు. ఏవో పురుషోత్తం శివకుమార్, ఏపీఎం రాధమ్మ, వైద్యులు జనార్ధన్, ఎన్జీవో శ్రీనివాసరావు, సుమతి, మంజుల, పావని, శారద, ధనమ్మ పాల్గొన్నారు.

## రైతులకు రహదారి ఏర్పాటు చేయాలి



**విడవలూరు, జులై 31, ప్రభాతవార్త:** మండలం వరిణి, దండిగుంట రైతులను ఎవరు కూడా పట్టించుకోవట్లేదని స్థానిక ఇంచార్జ్ ఎంఆర్ఓ భాను ప్రకాష్ కు టిడిపి నేత రాజయ్య వినతి పత్రం అందజేశారు, తమ గ్రామంలో ఉపాధి పనులు సక్రమంగా చేయాలని అధికారులను ఆయన కోరారు.

## కిల్కారి (బేబి చిరునవ్వు) కార్యక్రమంపై వైద్య సిబ్బందికి శిక్షణ తరగతి



**కావలి రూరల్, జులై 31 ప్రభాతవార్త** కిల్కారి (బేబి చిరునవ్వు) కార్యక్ర మంపై కావలి ఎంపిడివో కార్యాలయంలో వైద్యశాఖ సిబ్బందికి ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. ప్రోగ్రాం అధికారిణి కావలి డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బ్రిజిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ లంకేపల్లి రాజు మాట్లాడారు. కిల్కారి మొబైల్ అకాడమి కార్యక్రమం అనేది హిందీ పదమని, తెలుగులో ఆ పదానికి బేబీ చిరునవ్వు అని అర్ధం వస్తుందన్నారు. గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సూచనలు డైరెక్ట్‌గా వారి మొబైల్‌కు ఐవిఆర్ కాల్స్ ద్వారా భారత ప్రభుత్వం వారి మొబైల్‌కు పంపుతుంద న్నారు. గర్భిణీ స్త్రీలకు నాల్గవ వారం నుంచి వారికి ఈ కాల్స్ వస్తాయన్నారు. కొంత సమాచారాన్ని తయారు చేసి గర్భిణీ స్త్రీలకు భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపుతుందన్నారు. ఆ కాల్స్ ద్వారా కొంత సమాచారం తెలుసుకుని పూర్తి సమాచారం ఎఎన్‌యంలతో, ఆశలతో కలిసి తెలుసుకోవాల్సి వస్తుందన్నారు. గర్భిణీ స్త్రీలు వారికి మొబైల్స్‌కు వస్తున్న కిల్కారి కాల్స్‌ను లిఫ్ట్ చేసి భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సమాచారాన్ని వినాలని సూచించారు. నెల్లూరులో వింటున్న వారు 40 శాతం కాగా మిగిలిన వారి సంఖ్య నూరు శాతానికి పెంచాలని భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. కావలి రూరల్ మండలంలోని సర్వాయపాళెం, తుమ్మలపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కావలి అర్బన్ పరిధిలోని వైకుంఠపురం, రాజీవ్‌నగర్, వెంగళరావునగర్, పుల్లారెడ్డినగర్ పిహెచ్‌సిలకు చెందిన వైద్యాధికారులు డాక్టర్ టి.రమ్య, డాక్టర్ మేఘనాథ్‌చౌదరి, డాక్టర్ పి.నరేంద్ర, డాక్టర్ ఫరూక్, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ లక్ష్మీసౌజన్యలు పాల్గొన్నారు. వైద్య సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యేచే పింఛన్ల పంపిణీ



**కోవూరు జులై 31 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని 16 సచివాలయాల పరిధిలో గురువారం ఉదయం 6 గంటలకే పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ఇప్పటికే దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీరామాంజనేయులు అన్నారు. కోవూరులోని కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ మొత్తం మండలంలో 16 సచివాలయాలకు సంబంధించి 9570 ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి 4.54 కోట్లు కోవూరులోని ఏపీజీబీ , స్టేట్ బ్యాంక్ ద్వారా డ్రా కూడా చేయడం జరిగిందన్నారు. ఈ 16 సచివాలయాలకు సంబంధించి పింఛన్లు పొందుతున్న వారు ఇంటి దగ్గరే ఉండి పింఛన్ పొందాలన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మలదిబ్బ గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించి పంపిణీ చేస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించాలి



**కోవూరు జులై 31 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో ఉన్న వరి పొలాలను బుధవారం కోవూరు సహాయ వ్యవ సాయ సంచాలకులు సుజాత నిశితంగా పరిశీలన చేపట్టారు. ఈ సంద ర్భంగా రైతులకు వ్యవసాయ శాఖ ఇచ్చే సలహాలు, సూచనలను తప్పక పాటించాలన్నారు. ప్రస్తుతం పైరు లేత దశలో వేప నూనె, వేప గింజల కషాయం కలిపి పిచికారి చేసినట్లయితే తల్లి పురుగులు గుడ్లు పెట్టకుండా నివారించేందుకు అవకాశం ఉందన్నారు. రైతులు పొటాష్‌ను ఎకరాకు 35 కిలోల చొప్పున నాట్లు వేసేట ప్పు సగం, చిరుపుట దశలో సగం తప్పకుండా వాడాలని సూచించారు. ఈ విధంగా వాడితే పైర్లలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి తాలుగింజలు రాకుండా గింజ బరువుగా ఉంటుందన్నారు. పైర్లలో వ్యాధి నిరోధక శక్తి పెరిగినప్పుడు ఆకుముడత, ఆకునల్లి , మోముపిప్పి వంటి చీడపీడలు రాకుండా ఉంటాయన్నారు. ఈ సంద ర్భంగా మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మెహర్నిసా, చైతన్య, రైతులు ఉన్నారు.

## ఆయుర్వేద వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జులై 31 ప్రభాతవార్త :** ప్రాచీన కాలం నుంచి ఎన్నో రోగాలను నయం చేసే మందులు కేవలం ఆయుర్వేదంలోనే ఉన్నాయని, వీటిని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయుర్వేదిక్ వైద్యులు డాక్టర్ గంగాధర్ తెలిపారు. కోవూరు మండలం నందలగుంట గిరిజన కాలనీలో బుధవారం ఆ ప్రాంత ప్రజలకు ఆయుర్వేదంపై అవగాహన కల్పించడమే కాకుండా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆయుర్వేదంలో అనేక దీర్ఘకాలిక రోగాలను నయం చేసే సరైన చికిత్స , మందులు ఉన్నాయన్నారు. ఇటీవల కరోనా సమయంలో కూడా ఆయుర్వేద మందుల ద్వారా వారికి నయం కావడమే కాకుండా వారిలో రోగనిరోధక శక్తిని ఘననీయంగా పెంపుదల చేసేందుకు ఈ ఆయుర్వేద మందులు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. ఈ సందర్భంగా గిరిజనులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపాలెం ఆయుర్వేద వైద్యులు డాక్టర్ హేమంత్, కాంపౌండర్లు మల్లయ్య, శ్రీహరి, తదితరులు ఉన్నారు.

## పైప్‌లైన్ లీకేజీలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు జులై 31 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పైప్‌లైన్ లీకేజీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీరామాంజ నేయులు అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో చేపడుతున్న పైప్‌లైన్ లీకేజీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో రక్షిత నీటి పథకాలను కూడా క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎక్కడైనా మంచినీటి పైప్‌లైన్ లీకేజీలు ఉంటే వెంటనే వాటికి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలనిఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఉన్నారు.

## కళ్ల పట్ల నిర్లక్ష్యం చేయరాదు



**కోవూరు జులై 31 ప్రభాతవార్త** : మానవుని శరీరంలో ప్రధాన అవయమైన కళ్ల పట్ల నిర్లక్ష్యం చేస్తే జీవితమే అంధకారం అయ్యే పరిస్థితి వస్తుందని ఆప్తమాలజిస్ట్ సాంకేతిక నిపుణులు పి. వెంకటేష్ సూచించారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత నేత్ర పరీక్షల్ధుసైకియార్టిస్ట్ సేవలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు కంటి సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే వాటిని నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నేత్రపరీక్షలు నిర్వహించి కొంతమంది విద్యార్థులకు కళ్లజోళ్లు సూచించారు. ఈ సందర్భంగా మానసిక వైద్యులు డాక్టర్ గుర్రం సుజాత మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పద్ధతులపై మరింత అవగాహన చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల సంక్షేమానికి విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ విభాగం ద్వారా ఇటువంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహి స్తున్నామ న్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. మురళీకృష్ణ, విభాగాధి పతులు, అధ్యాపకులు , విద్యార్థులు ఉన్నారు.

## సాంప్రదాయబద్దంగా 9 రోజుల పాటు అత్యంత వైభవంగా గణేష్ ఉత్సవాలు



**కావలి, జులై 31 ప్రభాతవార్త** కావలి గ్రామదేవత శ్రీ కలుగోళ శాంభవి మాత ఆశీస్సులతో సాంప్రదాయబద్దంగా 9 రోజు ల పాటు గణేష్ ఉత్సవాలు అ త్యంత వైభవంగా నిర్వహిస్తు న్నట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కావలి మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ మలిశెట్టి విజయలక్ష్మి దంపతులు తెలిపారు. బుధవారం కావలి కలుగోళ శాంభవి ఆలయంలో టిడిపి నేతలు, కమిటీ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణంలో గణేష్ ఉత్సవాల ఆహ్వానపత్రికల్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మలిశెట్టి దంపతులు మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాల పాటు అత్యంత వైభవంగా కనీవినీ ఎరుగని రీతిలో గణేష్ ఉత్సవాలు నిర్వహించి ప్రత్యేకతను చాటిచెప్పామన్నారు. వైసిపి పాలన ఐదేళ్లలో కొన్ని పరిస్థితులు ప్రభావాల వల్ల ఉత్సవాలు జరపలేదన్నారు. ఈ ఏడాది సెప్టెంబరు 7వ తేది నుంచి 15వ తేది వరకు 9 రోజుల పాటు గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. మనసున్న మంచి వ్యక్తి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సహాయ సహకారాలతో గణేష్ ఉత్సవాల్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ 9 రోజుల పాటు అందరు సహాయ సహకారాలు అందించాలన్నారు. భక్తులు 9 రోజుల పాటు గణేష్ ఉత్సవాలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, మారిశెట్టి రమేష్, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు సుందర శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీనివాసులు, శివప్రసాద్, మాల్యాద్రి, నారాయణ, ఖాదర్‌బాషా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి పై ఎల్‌సిడిసి సర్వేను తనిఖీ



**పొదలకూరు, జులై 31, ప్రభాతవార్త** కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి ఎండిటి మందులు వాడితే అంగవైకల్యంను నివారించవచ్చునని జిల్లా న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డా. సురేంద్ర బాబు అన్నారు. ఎల్‌సిడిసి సర్వేలో భాగంగా బుధవారం ఆయన పొదలకూరులోని విరువూరు స్కూల్‌లో పిల్లలకు కుష్టి వ్యాధికి సంబంధించిన మచ్చల గురించి అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది చేస్తున్న సర్వేను జిల్లా న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డా. సురేంద్ర బాబు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనుమానిత కేసులు సంఖ్యలను పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం చేపట్టే ఎల్‌సిడిసి, ఎసిడిఆర్ఎస్ సర్వేల ద్వారా లెప్రసీ కేసులను గుర్తించి 2027 సంవత్స రానికి కుష్టు వ్యాధి రహిత దేశంగా భారతదేశాన్ని నిలబెట్టాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఎల్‌సిడిసి అనే కార్యక్రమంలో భాగంగా జులై 18వ తేది నుండి ఆగస్టు 2వ తేది వరకు జరిగే సర్వేలో కుష్టు వ్యాధిని గుర్తించడం జరుగుతుందని ఎవరికైనా పాలిపోయిన లేదా రాగి రంగు మచ్చలు లేదా స్పర్శలేని మచ్చలు, చెమట పట్టని మచ్చలు, ఇలాంటివి ఉన్న ఎడల వెంటనే సిబ్బందికి ఆరోగ్య సిబ్బందికి తెలియజేయడం ద్వారా వీరికి త్వరితగతిన ఎండిటి అనే మాత్రల ద్వారా చికిత్స ప్రారంభించడం వలన వారిని అంగవైకల్యం నుండి కాపాడవచ్చునని విద్యార్థులు కూడా కుష్టు వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలని, కుష్టు వ్యాధి గ్రస్తుల పట్ల ప్రేమ వాత్సల్యంతో మెలగవల్సిందిగా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ ఎం. మోహన్ రావు, ఆరోగ్య పర్యవేక్షకులు సరసమ్మ, ఆశలు పాల్గొన్నారు.

## అక్కంపేట ఇరిగేషన్ పనుల్లో భారీ కుంభకోణాలు

### - సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ స్టింగ్‌ఆపరేషన్



**మనుబోలు, జులై31, ప్రభాతవార్త :** మండలంలోని అక్కంపేట గ్రామంలో చెరువు పూడిక, చెరువు కట్ట మరమ్మత్తులు, పొటేళ్ల కాలువ పూడిక తీత పనులు చేయకుండానే సుమారు 45 లక్షల రూపాయలు ఇరిగే షన్ భూ కుంభకోణం జరిగిం దని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమో హ న్‌రెడ్డి తెలిపారు. మండలంలోని అక్కంపేట గ్రామ చెరువు, పొటేళ్ల కాలువ వద్ద బుధవారం ఉదయం వైకాపా ప్రభుత్వంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బినామి కిరణ్‌కుమార్‌రెడ్డి చేయకుండానే బిల్లులు చేసుకున్న పనుల ప్రదేశాల్లో స్టింగ్ ఆపరేషన్ మీడియా ఎదుట చూపించారు. తమ తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న సమయంలో నీరు చెట్టు కింద రైతులకు ఉపయోగపడే పనులు చేస్తే అప్పట్లో ఎన్నో విమర్శలు చేశారని, ఇప్పుడు వైకాపా నాయకులు దీనికేమి సమాధానం చెప్తారని నిలదీశారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.150 నుంచి రూ.200 కోట్ల ఇరిగేషన్ పనులు అవినీతి జరిగి ఉండవచ్చని తెలిపారు. మాజీ వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దమ్ముంటే ఇక్కడికి వస్తే పొటేళ్ల కాలువ పనులు వద్ద చేయకుండానే బిల్లులు చేసిన వైనాన్ని నిరూపిస్తానని చెప్పారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఐదు ప్యాకేజీలు బినామిలతో 2019 నుంచి 2024 జనవరి వరకు దోచుకున్నాడని ఆరోపించారు. అక్కంపేటకు చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి కోవూరు కాంగ్రెస్ అబ్యర్థిగా పోటీ చేసే సమయంలో రేవన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ తన కొడుకు పేరుతో సెల్ఫ్ అఫిడవిట్ 5.90 కోట్లు చేసినట్లు ఎన్నికల అధికారికి చూపించాడని ఆధారాలను సోమిరెడ్డి చెరువు వద్ద బయటపెట్టాడు. సీఐడీ, విజిలెన్స్, సీబీఐ బహిరంగ దోపిడికి విచారణ చేస్తారని తెలిపారు. చెరువులో 15 లక్షలు, చెరువు కట్టపైన రూ.15లక్షలు, పొటేళ్ల కాలువ పూడిక తీత రూ.15.70 లక్షలు, రోడ్డుకు రూ.15.10లక్షలు ఈ నాలుగు పనులకే రూ.45లక్షలు కిరణ్‌కుమార్‌రెడ్డి చేయకుండా బిల్లులు చేసుకున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. ఇంత భూ కుంభకోణంలో ఇరిగేషన్ అధికారులు, ఎస్ఈలు, డీఈలు, ఏఈల పాత్ర ఉందని విమర్శించారు. ఒక పార పని, జేసీబీ పని చేయకుండా అడ్డగోలుగా దోచుకోవడం ఏమిటని వాపోయారు. గ్రామస్తులు, రైతులకు తెలియకుండా ఇలా నాయకులు పని చేయడం ఎవరిని విడిచిపెట్టనని, భవిష్యత్తులో ఇలాంటి పనులు చేయాలంటే భయపడాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఆధా రాలతో సహా ఈ కుంభ కోణం గురించి చెప్పానని, ఈ అవినీతిపై ప్రూఫ్ చేసే బాధ్యత రైతులది, తనదని తెలిపారు. అనంతరం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అక్కంపేటలో వాటర్ ప్లాంట్ వద్ద చెట్లు నరికేసిన విషంపై సీరియస్ అయ్యారు. పంచాయతీ కార్యదర్శి అంకబాబును పిలిచి వాటర్ ప్లాంట్ తాళం తీయించి ఆ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ అధ్యక్షులు పెనమల్లి వెంకట కృష్ణారెడ్డికి తాగునీటి సరఫరా బాధ్యత అప్పగించారు. అనంతరం వీరంపల్లి వద్ద బండేపల్లి బ్రాంచ్ కాలువలో జీరో పాయింట్ నుండి పూడిక తీసినట్లు పనులు చేయకుండా బిల్లులు చేసిన విషయాన్ని అక్కడున్న డీఈ, ఏఈలను సోమిరెడ్డి నిలదీశారు. గ్రామం దగ్గర ఆ గ్రామ వైపుగా వైకాపా నాయకుడు సురేంద్రరెడ్డి పొలంలో రోడ్డు వేయించిన విషయాన్ని వీరంపల్లికి చెందిన టీడీపీ నాయకుడు మన్నారపు రఘురామయ్య, రామకృష్ణ, ప్రభాకర్, సోమిరెడ్డికి చూపించి చెప్పారు. మట్టితోలకాన్ని ప్రశ్నించినందుకు వైకాపా ప్రభుత్వంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సురేంద్ర రెడ్డి తనను నిర్దాక్షణ్యంగా 50 రోజులు జైల్లో పెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమిరెడ్డి పర్యటనతో ఇరిగేషన్ అధికారులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఆయా గ్రామాల వైకాపా నాయకుల్లో కూడా సోమిరెడ్డి పర్య టనతో టెన్షన్ మొదలైంది. సోమిరెడ్డి వెంట ఇన్‌ఛార్జీ ఎంపీడీఓ ఎంవీఎస్ఎస్ ప్రసాద్, సూపరింటెండెంట్ రవికుమార్‌రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ రాజమ్మ, పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మస్తాన్‌నా యుడు, అక్కంపేట టీడీపీ నాయకులు కూండ్ల రామ్‌మోహన్‌రెడ్డి, అంబటి వెంకట సుబ్బారెడ్డి, ఉడతా విజయ్, సర్వేపల్లి శివకుమార్, వెడిచర్ల వెంకటరమణారెడ్డి, వెందోటి భాస్కర్‌రెడ్డి, మానుగుంట సుధాకర్‌రెడ్డి, కసిరెడ్డి సునీల్‌రెడ్డి, మన్నెమాల ఆదెపరెడ్డి, యాళ్ళ యానాది నాయుడు, ఇనమడుగు పెంచలరెడ్డి, సూరిశెట్టి నాగేశ్వరరావు, మోమిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సభను విజయవంతం చేయండి



రావిగుంటపల్లి(రాపూరు), జూలై31ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులో ఆగష్టు 11వ తేదిన జరగనున్న మాదిగల ఆత్మీయ సదస్సును విజయవంతంచేయాలని యంఆర్ ఎ ఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య మాదిగ కోరారు. మండలంలోని బోజ్జన పల్లిపంచాయితీ పరిధిలోని రావిగుంటపల్లి ఆరుంధతీయవాడలో ఆయన మాదిగలతో సమావేశమై మాదిగల ఆత్మీయసభ ద్వారా మాదిగల అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని, మాదిగల అంతిమ లక్ష్యమైన ఎస్సీ వర్గీకరణసాధించుకోవాలంటే ప్రతి ఒక్కరు ఈ సభకు వచ్చి సంఘీబావం తెలపాలని కోరారు. ఈయన వెంట గ్రామ కమిటీనాయకులు శాసన రమేష్, బిల్లుపాటి ప్రభాకర్ కోమ్ముల గౌరయ్య, సర్వేపల్లి వెంకటేశ్, యూత్ నాయకులు శీను, తదితరులున్నారు.

## పాముకాటుతో మృతి చెందిన గిరిజన బాలిక కుటుంబానికి సాయం



రావూరు, జూలై 31ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరు పంచాయితీ పరిదిలోని వెంకటేశ్వరపురం గిరిజన కాలనీలో మంగళ వారంతెల్లవారుజామున పాము కాటుకు మృతి చెందిన లతిక కుటుంభ సభ్యు లకు సేవా భారతి తరపున ఆర్థిక సాయంఅం దజేశారు. విషయం తెలుసుకున్న సేవా భారతి వారు బాలిక తాతయ్య భూపతి రఘురామయ్య, జయ మ్మలకుకొంత మేర ఆర్థిక సాయం ఆందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుబాల బ్రహ్మయ్య, బిజెపి మండల పార్టీ ఆధ్యక్షుడు దూడల పెంచల య్య, వెలికింటి ప్రదీప్ కుమార్ రెడ్డి, శివ తదితరులున్నారు.

## సిద్ధవరం బిసీ కాలనీలో అక్రమంగా నిర్మాణాలు తొలగించారని ఆవేదన

**సిద్ధవరం(రాపూరు), జూలై31ప్రభాతవార్త** మండలంలోని సిద్దవరం బిసి కాలనీలో ఆక్రమణలు అంటూ అక్రమంగా తమ నిర్మాణాలు తొలగించారని పలువురుభాదితులు బుదవారం పేర్కొన్నారు. సోమవారం యంపీడీఓ, గ్రామ సెక్రటరీ, పోలీసు బందోబస్తుతో వచ్చి ఇంట్లోమగవారు ఎవరూ లేని సమయంలో తమ స్థలాలో వున్న నిర్మాణాలను తొలగించి చదును చేశారన్నారు. గత 50సంవత్సరాలుగా ఆ స్థలాలలో తాము పశువులు కట్టేసుకుంటూ, గడ్డివాములు వేసుకోని వుంటున్నామని తెలిపారు. అయితే గత ఏడాది జూలై 26 లో ఈ స్థలంలో ఎటువంటి రోడ్డు లేదని గ్రామ సభ నిర్వహించి గ్రామ సర్పంచ్, పంచాయితీ సెక్రటరీలు, గ్రామ సర్పంచ్‌లు గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానించారాన్నరు. అప్పుడే తమకు గోడను నిర్మించుకోమనిపంచాయితీ సెక్రటరీ చెప్పడం జరిగిందన్నారు. ఇప్పుడు ఆదే సెక్రటరీ అక్కడ రోడ్డు వుందంటూ కోందరి ఒత్తిళ్లకుతలొగ్గి తమ నిర్మాణాలను తొలగించడం జరిగిందని గత ఏడాది జూలై నెలలో జరిగిన గ్రామ సభ తీర్మాణాన్నిచూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒత్తిళ్లకు తలొగ్గిన అధికారులు తమ నిర్మాణాలు కూల్చివేశారని, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. లేని పక్షంలో తాము న్యాయ పోరంటంచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాదితులు కోటంరెడ్డి రవికుమార్ రెడ్డి, మోరంరెడ్డి రామి రెడ్డి, గుణభూషణమ్మ, పోలంరెడ్డి శివరావమ్మ, బండి శారదమ్మ, పోలంరెడ్డి కోటేశ్వర రెడ్డి తదితరులున్నారు.










## పాఠశాల దశలోనే విద్యతో పాటు విలువలు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి



కావలి, జులై 31 ప్రభాతవార్త పాఠశాల దశలోనే విద్యతో పాటు విలువలు నేర్పి ఉత్తమ పౌరులుగా ఎదిగేలా తీర్చిదిద్దాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయిని, కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ చాకలకొండ శారద తెలిపారు. కావలి పట్టణ వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు వన్నిపల్ హైస్కూలులో బుధవారం ఏర్పాటు చేసిన విద్యార్థులకు నైతిక, సామాజిక, జీవిత విలువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హయ్యూల్ హయ్యూమ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్యంలో క్రమశిక్షణకు, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యతలు ఇవ్వాలన్నారు. స్నేహాలు ఎంత పవిత్రంగా వుంటే జీవితం రాజమార్గంలో వెళుతుందన్నారు. మంచి స్నేహితులను కలిగి వుండాలని, నీతి, న్యాయం, ధర్మం జీవితాన్ని ఉత్తమ దశకు చేరుస్తాయన్నారు. టచ్ ఫోన్లకు బానిసలై చూడకూడని ఫోర్న్ సైట్ చూసి, అశ్లీల సినిమాల దుష్ప్రభావానికి గురికాకూడదన్నారు. ఇటీవల మైనర్ బాలురు చేసిన అఘాయిత్యాలకు అమాయక బాలికలు ఎలా బలయ్యారో విద్యార్థులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో స్నేహితుల్లా మెలుగుతూ ఏ సమస్య వచ్చినా భయపడకుండా పంచుకోవాలన్నారు. ఉద్రేకాలకు పోయి భవిష్యత్‌ను పాడుచేసుకోకుండా దేశానికి ఉత్తమ పౌరులుగా తయారుకావాలన్నారు. తాము చేపట్టిన పాఠశాల విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సును నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు పాల్గొన్నారు.




## నెల్లూరు రూరల్ ప్రెసిడెంట్‌గా సునీల్ కుమార్ ఎంపిక

**నెల్లూరు అర్బన్, జులై 31, ప్రభాతవార్త** ఎన్‌హెచ్‌ఆర్ అండ్ జెసీ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్‌ఆర్‌జెసి నెల్లూరు జిల్లా నూతన కమిటీని శ్రీనివాస్ స్టేట్ వర్కింగ్ చైర్మన్ ఆధ్వర్యంలో ఎన్నుకోబడింది. నెల్లూరు జిల్లా డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్‌గా కలిమేలి పవన్ కుమార్‌ను వైస్ ప్రెసిడెంట్‌గా సయ్యద్ మా లిక్ భాషను, రూరల్ ప్రెసిడెంట్‌గా సర్వేపల్లి సునీల్ కుమార్‌ను ఎన్నుకున్నారు.






# నేడు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

### లబ్ధిదారులకు ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ
### జిల్లాలో 3,13,784 మందికి రూ. 132.58 కోట్లు మంజూరు
### 48వ డివిజన్‌లో మంత్రి నారాయణ చేతులు మీదుగా పింఛన్ల పంపిణీ

నెల్లూరు అర్బన్, జులై 31, ప్రభాతవార్త జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. ఆగస్టు 1వ తేది గురువారం ఉదయం 6 గంటలకే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను అందించేందుకు సమాయత్తమయ్యారు. పింఛన్ల పంపిణీని కేవలం రెండు రోజుల్లోనే నూరు శాతం అందించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నెల 31వ తేదీనే బ్యాంకుల నుంచి పింఛన్ డబ్బులను డ్రా చేసుకుని ఆయా సచివాలయాల వారీగా పంపిణీకి సిద్ధం చేశారు. ప్రభుత్వ అధికారులే నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను అందిస్తారు. ఆగస్టు 1,2వ తేదీల్లోగా ఎట్టిపరిస్థితిల్లో నూటికి నూరుశాతం పింఛన్లను అందించాలని అధికారులకు కలెక్టర్ ఆనంద్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. జిల్లాలో ఆగస్టు 1వ తేదీన 3,13,784 మంది పలురకాల పింఛన్ లబ్ధిదారులకు చెల్లించేందుకు రూ. 132.58 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. పింఛన్ల పంపిణీకి జిల్లా వ్యాప్తంగా 6994 మంది సిబ్బందిని క్లస్టర్ల వారీగా మ్యాపింగ్ చేశారు.

**48వ డివిజన్‌లో మంత్రి నారాయణ చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ** నెల్లూరు నగరంలోని 48వ డివిజన్ పోర్లుకట్ట ప్రాంతంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

**- కుడితిపాలెంలో వికలాంగుడికి రూ. 15 వేలు పింఛన్ మంజూరు** ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం గ్రామానికి చెందిన పులి సుమన్‌కు రూ. 15 వేల వికలాంగుల పింఛన్‌ను అధికారులు అందించనున్నారు. ఇటీవల మంచానికే పరిమితమైన పులి సుమన్‌కు రూ. 15 వేల ఫించన్ అందించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీని అందజేయగా, అతనికి రూ. 15 వేలు పింఛన్‌ను కలెక్టరు ఆనంద్ మంజూరు చేశారు. ఈ మేరకు గురువారం అధికారులు సుమన్ ఇంటికి వెళ్లి నూతనంగా మంజూరైన రూ. 15 వేల పింఛన్‌ను అందజేయనున్నారు.

## వెంగళరావునగర్ అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**కావలి, జులై 31 ప్రభాతవార్త** కావలి పట్టణ వెంగళరావునగర్‌లో జరుగు తు న్న అభివృద్ధి పనులను కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ బుధవారం స్వయంగా పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని సం బంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృ ష్ణారెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి పను లు పరిశీలించి అధికారులకు పలు సూ చనలు అందజేయడం జరిగిందన్నారు. వెంగళరావునగర్ ప్రాంత ప్రజలు,నాయకులతో వారి సమస్యల్ని అడిగి కమిషనర్ తెలుసుకున్నారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్స్‌పెక్టర్, మున్సిపల్ ఎఇ, డిఇ, సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బుచ్చిలో కమీషనర్ రమణబాబు సుడిగాలి పర్యటన



**బుచ్చి జులై 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ము న్సి ఫల్ కమీషనర్ వెంకట రమ ణబాబు ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లోసుడిగాలి పర్యటనచేశారు. ఉద యం 5 గంటలకు బేల్దారిపాళెం, వాస వినగర్, షాదిమంజిల్, పాత చేపల మార్కెట్, పాత ము న్సిపల్‌భవనం,తదితర ప్రాంతాల్లో పారిశుద్య కార్మికుల పనితీరును, హాజరును ఆయన పరిశీలిం చారు. మున్సిపల్ శాఖ సిబ్బందికి కార్మికులకు త గు సూచనలు నగరప్రజల నుండి వచ్చిన ఫిర్యా దు మేరకు ఆప్రాంతాలను ప్రత్యేకంగా పరిశీలించారు. సిబ్బందికి సహకరించాలని వ్యాపారస్తులను నగర ప్రజలనుకోరారు. వార్డులలో ఫిర్యాదు వెంటనే పరిష్కరిం చాలని సిబ్బందికి సూచించారు. ఆయా శాఖల ఫిర్యాదుల పరిష్కారం 24 గంటలు పడుతుందని అన్నారు.

## సీతారాముల కళ్యాణంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి రూరల్, జులై 31 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం చెంచుగానిపాళెం గ్రామంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్స వంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని స్వామి వార్లకు నూతన వస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కావ్య కృష్ణారెడ్డి స్వామి వారి ఆశీస్సులు అందరికి వుండాలని కోరారు. చెంచుగానిపాళెం విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి గ్రామ ప్రజలు, ఆలయ బాధ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయనను దుశ్శా లువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, శ్రీధర్‌రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలు..
## - రాత్రి వేళలో జేసీబీ, పగటిపూట కూలీలు



ఉలవపాడు, జులై31, ప్రభాతవార్త అధికారుల నిర్లక్ష్య వైఖరి పర్యవేక్షణ లోపంతో రెచ్చిపోతున్న మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకి చెలరేగిపోతున్నారు. జలవనరుల శాఖ అధికారుల అనుమతులు లేకుండా జేసీబీ సహాయంతో పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఉలవపాడు మండలంలో మట్టి మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు లేని రోజున అదునుగా చేసుకొని రాజుపాలెం పెద్ద చెరువు నుండి అక్రమంగా మట్టిని తరలించుకుంటూ వారి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇదే విధంగా పెద్ద చెరువు, చిన్న చెరువులలో వారి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇదే విధంగా పెద్దచెరువు, చిన్న చెరువులలో పెద్దపెద్దగా గోతులు ఏర్పడి మూగజీవాలు బురదలో కూరుకుపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. గుట్టుచప్పుడు కాకుండా రాత్రి వేళలో జేసీబీ సహాయంతో మట్టి కుప్పలు పోసి ఉదయం కూలీలతో ట్రాక్టర్‌తో మట్టి నింపుకుంటూ తరలిస్తున్నారు. ఎవరైనా అడిగితే వ్యవసాయ భూములకు కూలీల ద్వారా తాము మట్టి తరలించుకుంటున్నామంటూ జవాబు ఇస్తున్నారు. ఇంత అన్యాయం జరుగుతున్నా ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ పట్టించుకోకపోగా ఈ వ్యవహారాన్ని చోద్యంగా చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వ ధనంపై హైటెక్ మోసాలు చేస్తున్న మాఫియాలపై ప్రత్యేక నిఘా ఉంచి చాలా రేగిపోతున్న మట్టి మాఫియా ఆగడాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా డి.ఈ.ఈ నాగేంద్ర కుమార్
## ఉద్యోగ పదవి విరమణ సన్మానసభ



**నెల్లూరు కార్పొరేషన్,జులై 31,ప్రభాతవార్త:** మంగళగిరి మున్సిపాలిటి ఇంజనీరింగ్ విభాగం ఎం.ఎ.ఇ (ఎలక్ట్రికల్)గా,నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా 43 సంవత్సరములు పనిచేసిన సి.వి నాగేంద్ర కుమార్ ఉద్యోగ పదవి విరమణ సన్మాన సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మంగళవారం నెల్లూరు నగరంలోని విజయమహల్ గేట్ సెంటర్ వద్ద ఉన్న,కృష్ణ సాయి కన్వెన్షన్‌హాల్‌లో ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ శ్రీనివాస్ సంజయ్ సభాధ్యాక్షులుగా వ్యవ హరించిన ఈ కార్యక్రమానికి అధికారులు,ఉద్యోగులు ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ,సూపరింటెండెంట్ ఇంజనీర్ సంపత్‌కుమార్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా ఉద్యోగం చేయడం చాలా గొప్పవిషయమని కొనియాడారు.నెల్లూరు మున్సిపాలిటీ కార్పొరేషన్ గా అపగ్రేడ్ పడిదుకులు ఎదుర్కొని అటు ఉద్యోగ ధర్మం,ఇటు నగర ప్రజలకు కార్పొరేషన్ అందించు అవసరమైన అన్ని సేవలను అందించేందుకు కృషి చేశారని ప్రశంసించారు.అలాగే నగరాన్ని చీకటి నుండి వెలుగులోకి తీసుకొచ్చేందుకు చేసిన కృషి చాలా గొప్పదన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసిన పలువురు అధికారులు కూడా ఆయనను ప్రసంగించారు.అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో మాజీ మున్సిపల్ చైర్పర్స న్ అనురాధ,ఈ.ఈ చంద్రయ్య,మేనేజర్ ఇనాయతుల్లా,కార్పొరేటర్ రామకృష్ణ ,మాజీ కార్పొరేటర్లు ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్,కత్తి శ్రీనివాసులు,కార్పొరేషన్ డి.ఈ.ఈలు ముజాహదీన్,అనిల్ కుమార్,ప్రసాద్,సురేష్,ఈ.ఎ.ఇలు ఉద్యోగులు,సిబ్బంది,స్నేహితులు, బంధువులు ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి రూరల్ ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణ



**కావలి రూరల్, జులై 31 ప్రభాతవార్త** కావలి రూరల్ ఎస్‌ఐగా బాల కృష్ణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో కావలి వన్ టౌన్, టు టౌన్ పోలీస్ స్టేషన్లలో ఎస్‌ఐగా విధులు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా జరిగిన బదిలీలలో గుంటూరులో విధులు నిర్వహించారు. తిరిగి అక్కడ నుండి కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు ఎస్‌ఐగా రావడం జరిగింది. శాంతిభద్రతలకు ఎటువంటి అవరోధాలుగా కలిగించినా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్‌ఐ బాలకృష్ణ తెలిపారు.

## రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా సోమశేఖర్ రెడ్డి



**నెల్లూరు, జులై 31, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బుధవారం ఏ సోమశేఖర్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మొదటగా డివిజన్ గురించి పూర్తి అవగాహన చేసుకుంటానని తెలిపారు. 2021 జూన్ 16వ తేది నుండి 2024 జులై 30 వరకు నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేశానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాలకు అనుగుణంగా మెరుగైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించేందుకు కష్టపడి పనిచేస్తానని తెలిపారు. జిల్లాలోని అధికారులు, సిబ్బంది, యూనియన్ నాయకులు, అసోసియేషన్ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛాన్ని అందజేసి, అభినందనలు తెలియజేశారు.

## నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా శేఖర్



**నెల్లూరు, జులై 31, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు ఆపరేషన్ సబ్ డివిజన్ ఏ.కె నగర్ నందు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తూ పదోన్నతి పై నెల్లూరు టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బుధవారం ఎం. శ్రీధర్ పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఏకె నగర్ సబ్ డివిజన్, రాజేంద్ర నగర్ సబ్ డివిజన్‌లలో ఏఈగా, ఏడిఈగా పనిచేసిన అనుభవంతో అందరి ఉద్యోగస్థులను కలుపుకుని డివిజన్‌ను అన్ని విధాలా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుగుణంగా పనిచేస్తానని తెలియజేశారు. జిల్లాలోని అధికారులు, సిబ్బంది, యూనియన్ నాయకులు, అసోసియేషన్ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛాన్ని అందించారు.

## ఇసుక అక్రమ రవాణాకు చెక్



**ఇందుకూరుపేట, జులై31, ప్రభాతవార్త** మండలంలో ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెడుతూ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో పల్లిపాడు ముదివర్తిపాలెం, కుడితిపాలెం గ్రామాల్లో ఇసుక దిబ్బల నుండి అక్రమ రవాణా జరగకుండా 24 గంటలు సిబ్బందిని నియమించినట్లు ఇందుకూరుపేట సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ప్రతి రోజు అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఎస్‌బీఎస్ స్టేషన్ ఇందుకూరుపేట పరిధిలో ఈనెలలో సుమారు 10 ట్రాక్టర్లను మరియు టన్నుల ఇసుకను సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఖజానాకు 1,00,000 రూపాయలు జనాల రూపంలో జమ చేశామని తెలిపారు. మరియు రెండు ట్రాక్టర్లు ఇందుకూరుపేట పోలీసు స్టేషన్‌లో అప్పగించామని అన్నారు.ఇందుకూరుపేట, టీపీ గూడూరు, ముత్తుకూరు మండలం గ్రామ ప్రజలు, ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. (ఫోన్ నెంబరు 9440902526) ఇసుక అక్రమ రవాణా ఎవరు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శాకాంబరి అలంకారంలో నాగవరపమ్మ



**కోవూరు జులై 31 ప్రభాతవార్త** : కోవూరులో వెలసి ఉన్న గ్రామదేవత నాగవరపమ్మ దేవస్థానంలో ఆషా ఢమాస బుధవారం పర్వదినం సందర్భంగా ప్రాత: కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వ నాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించా రు.ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారు పం డ్లు శాకాంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చా రు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచిభక్తులు అధిక సం ఖ్యలో అమ్మవారికి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీక రించారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, వంశీ స్వామి, శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## అన్నాక్యాంటిన్లకు డొక్కా సీతమ్మ పేరు పెట్టడం హర్షనీయం



**సంగం జులై 31 ప్రభాతవార్త** పేద ప్రజల ఆకలి తీర్చే అన్నా క్యాంటిన్లకు ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు,డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరు పెట్టడం హర్షనీయమని జెండాదిబ్బ తెలుగుదేశం నాయకులు నెల్లూరు పెంచలయ్య ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆత్మకూరు నియోజకర్గం అనూహ్య రీతిలో అభివృద్ధి చేస్తున్న దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలో అన్నా క్యాంటిన్లు ఏర్పాటు అవుతాయి అవి పేద ప్రజల కు ఎంతో ఉపయోగపడుతాయని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు విజన్ కలిగిన నాయకుడని ఆయన నేతృత్వంలో ప్రకటిం చిన ప్రతి హామి ఒక్కొక్కటిగా అమలు అవుతాయని ఆయన దీమా వ్యక్తం చేశారు.

## ఢిల్లీ స్వాతంత్ర్య వేడుకలకు కరేడు పాఠశాల ఎంపిక



ఉలవపాడు, జులై31, ప్రభాతవార్త మండలం లోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు కాటబత్తిన కృష్ణ మరియు విద్యార్థి కోటంగారి సాయి చరణ్ ఈ సంవత్సరం ఆగష్టు 15వ తేదీన ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనుటకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్నూరు శ్రీనివాసులు బుధవారంతెలియజేశారు.విద్యార్థులను మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. స్వాతంత్ర్య వేడుకలకు ఎంపికైన ఉపాధ్యాయుడు, విద్యార్థినీ పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలోఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.